

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
బుధవారం 25 సెప్టెంబర్ 2024



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

# కట్టుదిట్టంగా ఓటరు జాబితా సవరణ

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష

### సీఈఓ సుదర్శన్ రెడ్డి






సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి బీ ఎస్ఎస్ఆర్-2025 లో భాగంగా నిర్వహిస్తున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను కట్టుదిట్టంగా చేపడుతూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు.మంగళవారం హైదరాబాద్ నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ నెట్ 2.0 తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా సీ.ఈ.ఓ మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణలో భాగంగా కొనసాగుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియ వేగవంతమయ్యిందని, వారం రోజుల వ్యవధిలోనే 55 శాతం నుండి 95 శాతానికి చేరుకుందని జిల్లా కలెక్టర్లు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ లు, సూపర్వైజర్లను అభినందించారు.అయితే మరో ఐదు రోజుల వ్యవధి మాత్రమే మిగిలి ఉన్నందున గడువులోపు ఇంటింటి సర్వేను అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో వంద శాతం పూర్తి చేయాలని సూచించారు.

వివరాలు 2లో

# రాజీపడేటట్లు కక్షిదారులకు కౌన్సిలింగ్ నిర్వహించాలి

### సిపి అనురాధ





- రాజీమార్గం రాజ మార్గం.
- లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలి.

వివరాలు 2లో

# పారిశ్రామికవేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి

### రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని హుస్నాబాద్ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా అక్కన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న టిజిఐఐసి ఇండస్ట్రియల్ పార్కులో ఉత్సాహవంతులైన పారిశ్రామికవేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలోటిజిఐఐసిఅధికారులు, పారిశ్రామికవేత్తలు, సంబంధిత శాఖల జిల్లా అధికారుల తో సమావేశం నిర్వహించారు.

వివరాలు 2లో

## రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

### రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర సమావేశంలో. శాసనసభ్యులు, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి

**మీ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా : ప్రతి హామీని నెరవేరుస్తాం**

పటాన్ చెరు మేజర్ న్యూస్ : పల్లె నుండి పట్నం వరకు నిత్యం ప్రజలతో సంబంధాలు కలిగి ఉండే రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామని శాసన సభ్యులు, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటుచేసిన రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాల చరిత్ర కలిగిన రేషన్ డీలర్ల సంఘానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా తనను ఎన్నుకోవడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. ప్రకృతి విపత్తుల సంభవించిన, కరోనా లాంటి మహమ్మారి మూలంగా లక్షలాదిమంది చనిపోయిన సమయంలోనూ ప్రాణాలకు తెగించి ప్రజలకు నిత్యవసర వస్తువులు అందించడంలో రేషన్ డీలర్ల పాత్ర శ్లాఘనీయమన్నారు. దశాబ్ద కాలంగా రేషన్ డీలర్లు వివిధ సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

## ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

### : చీఫ్ ఎలెక్టోరల్ అధికారి సి. సుదర్శన్ రెడ్డి




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి. : రాష్ట్రంలో ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని లచీఫ్ ఎలెక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు, రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం, హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో స్పెషల్ సమ్మరీ రివీజన్ (ఎస్-ఎస్ఆర్), ఈఆర్ఓ నెట్ 2.0 పై లచీఫ్ ఎలెక్టోరల్ అధికారి సి. సుదర్శన్ రెడ్డి,లి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెదక్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్, రాహుల్ రాజ్ పాల్గొన్నారు

వివరాలు 2లో

సూర్య
www.suryaa.com
బుధవారం
25 సెప్టెంబర్ 2024

# కట్టుదిట్టంగా ఓటరు జాబితా సవరణ

**మొదటి పేజి తరువాయి**

క్షేత్రస్థాయిలో బీఎల్ఓలు, సూపర్వైజర్లు తప్పనిసరిగా ప్రతి ఇంటిని, తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని తప్పక సందర్శించాలని, తద్వారా ఓటరు జాబితాలో ఎలాంటి సాంకేతిక తప్పిదాలు చోటుచేసుకునేందుకు అవకాశం ఉండదని హితవు పలికారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియను ఓటరు ముసాయిదా జాబితా వెలువరించడానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రం కొనసాగుతున్న ప్రదేశాన్ని తెలియజేసేలా ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు.అదేవిధంగా ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించి పెండింగ్ ఉన్న ఫారం 6, ఫారం 6 ఏ, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలన జరపాలని సూచించారు.

ఈ నెలాఖరు వరకు అన్ని పెండింగ్ దరఖాస్తులపరిష్కరించాలన్నారు.శాశ్వత ప్రాతిపదికన ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలు క్షేత్రస్థాయిలో సేకరించి, ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా నోటీసు జారీ చేసిన మీదట అలాంటి వారి పేర్లను జాబితా నుండి తొలగించాలని తెలిపారు.డెమోగ్రాఫికల్ సిమిలారిటీలు కలిగిన వాటిని జాబితా నుండి తొలగించేందుకు ఇంటింటి సర్వే కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని, దీనివల్ల ఎన్నికల సమయంలో హడావుడి పడాల్సిన అవసరం ఉండదని అన్నారు. కాగా, ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని , ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదని అన్నారు.ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, ఎస్ఎస్ఆర్ -2025 తో ముడిపడిన అంశాలను ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు. వారితో సమావేశాలు నిర్వహించే సందర్భంగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాల్సిందిగా నోటీసుల ద్వారా కోరాలని సీఈఓ సూచించారుకొత్త ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించిన వివరాలను సకాలంలో సమర్పించాలని అన్నారు. కాగా, మెదక్ -నిజామాబాద్ -ఆదిలాబాద్ -కరీంనగర్ జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ స్థానాలతో పాటు, ఖమ్మం నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గ స్థానాల పరిధిలోని ఓటర్ల పేర్ల నమోదు కోసం ఈ నెల 30న పబ్లిక్ నోటీస్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు కోసం పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి, ఆర్ డి ఓ లు తహసీల్దార్ లు,ఎన్నికల సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రాజీపడేటట్లు కక్షిదారులకు కౌన్సిలింగ్ నిర్వహించాలి

**మొదటి పేజి తరువాయి**

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఈ నెల 28 న జరుగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ పడేటట్లు కౌన్సిలింగ్ నిర్వహించాలని సిపి అనురాధ సూచించారు. మంగళ వారం రోజున కమిషనర్ కార్యాలయంలో కోర్టు విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి జాతీయ మెగా లోక్ అదాలత్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క సిడిఓ చాలెంజ్ తీసుకొని విధులు నిర్వహించాలని అన్నారు.లోక్ అదాలత్ లో రాజీపడే కేసులలో రాజీపడేటట్లు ఫిర్యాది మరియు ముద్దాయి ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీపడి కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని, రాజీ పడ్డ దగిన కేసుల్లో ఇరువర్గాల వారిని పిలిపించి చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసిమెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గం రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. లిస్ట్ అవుట్ చేసిన కేసులలో అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని తెలిపారు. పెండింగ్ ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్ ను ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో కూడా సంబంధిత బాధితులను పిలిపించి కేసులు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు వెంటనే తీసుకోవాలని తెలిపారు. జుడిషియల్ అధికారులతో లైజనింగ్ ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని చెప్పారు. లోక్ అదాలత్ లో సాధ్యమైనంతవరకు ఎక్కువ మొత్తంలో కేసులు డిస్పోజల్ పోయేటట్లు చూడాలని తెలిపారు. సమన్స్, వారెంట్స్ కేసులలో కోర్టులో జరిగే ప్రాసెస్ ప్రతిరోజు డాటా సి సి టి.ఎన్ ఎస్ లో ఎంట్రీ చేయాలని సూచించారు.

నాలుగు రకాలుగా కేసులను డిస్పోజల్ చేయవచ్చునని తెలిపారు.లోక్ అదాలత్ లో కాంప్రమైజ్, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవడం, కేసులలో అడ్మిషన్ చేయడం, పోలీస్ డిస్పోజల్ నాలుగు టార్గెట్గా పెట్టుకుని యుఐ కేసులు తగ్గించాలని సూచించారు.

పోలీస్ స్టేషన్లో ఫంక్షనల్ వర్టికల్ విధులు నిర్వహించే సిబ్బంది, సీసీ టి ఎన్ ఎస్ డాటా ఎంట్రీ యొక్క ఫర్ఫార్మెన్స్ ను బట్టి, అప్రిసియేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ అప్రిసియేషన్ సర్టిఫికెట్ పొందే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి రోజూ క్రమం తప్పకుండా కోర్టుకు వెళ్లాలని, నేరస్తులకు పోక్సో, మర్డర్, రేప్, మరియు ఇతర గ్రీన్ కేసులలో నేరస్తులకు శిక్షలు పడేలా సాక్షులకు బ్రీఫింగ్ ఇవ్వాలని సూచించారు. కోర్టు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ యస్. మల్లారెడ్డి,సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ లోకేశ్వర్, కోర్టు విధులు నిర్వహించే సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటర్ల నమోదుకు ఏర్పాట్లు

**ఈ నెల 30 నుండి నవంబర్ 06 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు**
**డిసెంబర్ 30 న ఓటరు తుది జాబితా : కలెక్టర్ క్రాంతి వల్లూరు వెల్లడి.**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి. బీ నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు చెందిన అర్హత కలిగిన ఓటర్లు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం ఈ నెల (సెప్టెంబర్) 30 నుండి దరఖాస్తులు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. పై నాలుగు జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గ స్థానంతో పాటు, పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ స్థానం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రస్తుత ఎమ్మెల్సీ సభ్యుల కాలపరిమితి 2025 మార్చి 29 నాటితో ముగియనుందని తెలిపారు.ఈ నేపథ్యంలో ఖాళీ కానున్న ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానాలకు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఎలక్షన్ కమిషన్ అర్హత కలిగిన ఓటర్లకు పేర్ల నమోదు కోసం అవకాశం కల్పిస్తూ ఈ నెల 30న పబ్లిక్ నోటీసును జారీ చేయనుందని తెలిపారు. అక్టోబర్ 16, 25 వ తేదీలలో రెండు పర్యాయాలు పత్రికాముఖంగా కూడా ప్రకటనలు జారీ చేస్తారని అన్నారు. 2024 నవంబర్ 06 వ తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని, ఏఈఆర్ఓ కార్యాలయాల్లో నేరుగా కూడా ఓటర్లు దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గడువులోపు దాఖలైన దరఖాస్తులను పరిశీలించిన మీదట నవంబర్ 23 న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు. ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే నవంబర్ 23 నుండి డిసెంబర్ 09 వ తేదీ వరకు తెలియజేయవచ్చని అన్నారు. 2024 డిసెంబర్ 30 న నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలతో కూడిన గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానాలకు సంబంధించిన తుది ఓటరు జాబితాను వెలువరించడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అర్హులైన ఓటర్లు జాబితాలో పేర్ల నమోదు కోసం ఈ నెల 30 నుండి 2024 నవంబర్ 06 వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్లు ఫారం-18 లో, ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు ఫారం-19 లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.

# పారిశ్రామికవేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి

**మొదటి పేజి తరువాయి**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెనుకబడిన హుస్నాబాద్ ప్రాంతంలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందడం ద్వారా ఆ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయనే ఉద్దేశంతో అక్కన్నపేట మండల కేంద్రంలో టిజిఐఐసి ద్వారా 80 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి ఇప్పటికే ప్రభుత్వం 431 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని ఆ నిధులతో కాలువలు నిర్మాణానికి చర్యలు జరుగుతున్నాయని అన్నారు. దీంతోపాటు హుస్నాబాద్ ప్రాంతంలో 640 చెరువులు ఉన్నాయని వచ్చే వానాకాలం నాటికి గౌరవెల్లి ప్రాజెక్టు నీటితో హుస్నాబాద్ ప్రాంతంలో అధిక పంటలు పండి అధిక దిగుబడులు సాధించి వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి చాలా అనుకూలంగా మారుతుందని అన్నారు. హుస్నాబాద్ ప్రాంతం కరీంనగర్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట పట్టణాలకు 30 నుండి 40 కిలోమీటర్ల లోపే ఉండడం మరియు ఇప్పటికే సిద్దిపేట ఎల్కతుర్తి మధ్య ఫోర్ లైన్స్ రోడ్డు నిర్మాణం పూర్తి కావస్తుందని, త్వరలోనే 170 కోట్లతో హుస్నాబాద్ కరీంనగర్ ఫోర్ లైన్స్ రోడ్డు నిర్మాణం చేపడతామని, హుస్నాబాద్, జనగామ మధ్య ఫోర్ లైన్స్ రోడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేస్తున్నామని రవాణా సౌకర్యం సమస్య ఉండదని అన్నారు. ఎలాంటి సమస్యలు లేని ప్రభుత్వ భూమిలో ఇండస్ట్రియల్ పార్క్ ను నిర్మిస్తున్నందున యజమానులకు ఎలాంటి ప్రాబ్లం ఉండదని అన్నారు. ఇండస్ట్రియల్ పార్కులో నీరు, రహదారులు, విద్యుత్తు, డ్రైనేజీ తదితర అన్ని సౌకర్యాలను కల్పించి ఇవ్వడం జరుగుతుందన్నారు. పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని రకాల పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. అలాగే వర్గల్ టిజిఐఐసి ఇండస్ట్రియల్ పార్కులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేవారికి జిల్లా అధికార యంత్రాంగం తరపున పూర్తి సహకారం ఉంటుందని ఈ మధ్యన ప్రభుత్వం ప్రకటించిన ఎంఎస్ఏంఈ స్కీం ప్రోత్సాహం మరియు ఇతర ప్రభుత్వ స్కీములను ఉపయోగించుకోవచ్చని, బ్యాంకులతో సమన్వయం చేస్తామని అన్నారు.టిజిఐఐసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ అక్కన్నపేటలో ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధికి ముందే మంత్రి పారిశ్రామికవేత్తలతో సమావేశం నిర్వహించడం ఆ ప్రాంత అభివృద్ధికి చాలా దోహదపడుతుందని, అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం తోపాటు పరిశ్రమల ఏర్పాటుకు డిపిఆర్ తయారు మరియు ఆన్లైన్ అప్లికేషన్ లకు సహాయం చేసేందుకు మా జోనల్ ఆఫీసర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట, హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, జిల్లా పరిశ్రమల అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారి తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**మొదటి పేజి తరువాయి**

ఈ సందర్భంగా లిచీఫ్ ఎలెక్టోరల్ అధికారిలి మాట్లాడుతూ.. గత వారం రోజులుగా నూతన ఓటర్ నమోదుపై చేపట్టిన ఇంటింటి సర్వే పని తీరు చాలా మెరుగుపడిందని, ఇప్పటి వరకు 90 శాతంపైగా ఇంటింటి సర్వే పూర్తయిందని, సెప్టెంబర్ 28 నాటికి ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ లో ఉన్న ఓటర్ల నమోదుకు సంబంధించి ఫార్మ్ 6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటింటి సర్వేలో ఆధార్ నంబర్ సేకరణ తప్పనిసరి కాదని, ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదన్నారు. ఇంటింటి సర్వేకు సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. యాప్ వినియోగంపై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ, డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ 29లోపు పూర్తి చేయాలని సీఈఓ అధికారులను ఆదేశించారు.ఒకే కుటుంబానికి చెందిన వారి ఓట్లు దగ్గరలో ఉన్న పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.పోలింగ్ కేంద్రాలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సంబంధిత ఎన్నికల ఏఆర్ఓలు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి ఓటరుకు ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులతో సమావేశమై ఓటరు నమోదు, సవరణ ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నియోజకవర్గాల్లో బీఎల్ఓలు ప్రతి ఇంటిని సందర్శించి, ఓటరు జాబితాకు సంబంధించి మార్పులు, చేర్పుల గురించి ఓటర్లకు వివరించాలన్నారు. మరణించిన ఓటర్లను తొలగించడం, ఫొటో గుర్తింపు కార్డుకు సంబంధించి సరిగాలేని ఫొటోలను సేకరించాలన్నారు. ఇంటి నంబర్, ఇతర సవరణ కోసం ఫార్మ్-8 ద్వారా ఓటర్ల నుంచి తీసుకోవాలన్నారు. అదే విధంగా 1-1-2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి ఓటరు నమోదుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా ప్రజలు, విద్యార్థివిద్యార్థినిలు, యువకులు, మహిళా సంఘాలు, ఎన్జీవోలు, పూర్తిస్థాయిలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, అన్ని మండలాల తహసీల్దార్ లు, ఎన్నికల సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.



## ఏఎంఎస్‌ను కొనసాగించండి - జలమండలి ఎండీ అశోక్ రెడ్డికి కాంట్రాక్టర్ల వినతి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జలమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాన్యువల్ మెయింటెనెన్స్ సిస్టం (ఏఎంఎస్) కొనసాగించాలని ఏఎంఎస్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇనామ్ ఉల్ హక్ కోరారు. ఈ మేరకు ఎండీ అశోక రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తాము ఏంఎస్ కింద జలమండలి పరిధిలోని అన్ని డివిజన్లలో ఎమర్జెన్సీ పనులు మొదలు ఎంసీసీ ఫిర్యాదుల్లో వచ్చే పొల్యూషన్, లీకేజీలు, చోకేజీలు, డ్యామేజ్ అయిన సీవరేజి మ్యాన్ హోళ్లు, పైపు లైన్ల మరమ్మతులు, సివిల్ వర్కులు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, మాన్ సూన్ యాక్షన్ ప్లాన్ వరకు అన్ని పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో ఎస్ఎస్ఆర్ పద్ధతి అమల్లో ఉన్నప్పుడు చాలా తక్కువ మొత్తంలో పని కేటాయించే వారని.. దీని వల్ల అంతే స్థాయిలో పనులు జరిగేవన్నారు. కానీ తర్వాత వచ్చిన ఏఎంఎస్ వల్ల తక్కువ కాలంలో అన్ని రకాల పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గత వ్యవస్థలో 12 శాతం జీఎస్టీ ఉంటే.. ఇప్పుడు 18 శాతం జీఎస్టీ కడుతున్నామన్నారు. అంతే కాకుండా మెటీరియల్ ఖర్చు కూడా పెరిగిందన్నారు. అయినా.. వాటన్నింటికి వెనుకాడకుండా.. జలమండలి అధికారుల ఆదేశాల మేరకు నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తున్నామని వివరించారు. ఇందుకు థర్డ్ పార్టీ నుంచి క్వాలిటీ ధ్రువపత్రాల్ని సైతం అందుకుంటున్నామని చెప్పారు.అంతే కాకుండా.. ఈ ఏఎంఎస్ వల్ల తాము చేసిన పనులకు నిర్ణీత గడువులోగా బిల్లులు కూడా అందుకుంటున్నామన్నారు. ఇందుకోసం ఎండీ అశోక్ రెడ్డికి, బోర్డు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కానీ కొన్ని కాంట్రాక్టర్ల అసోసియేషన్లు ఏఎంఎస్ పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని.. బోర్డు పాలసీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయని చెప్పారు. కానీ తమ మద్దతు మాత్రం ఏఎంఎస్ కే ఉందని స్పష్టం చేశారు. ఈ ఏఎంఎస్ వ్యవస్థను భవిష్యత్తులోనూ ఇలాగే కొనసాగించాలని, అందుకు తమ అసోసియేషన్ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

## పద్మశాలీలకు పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

- ఉపాధి అవకాశాలు కల్పించి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం అందించాలి
- రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ వీరప్రతి అనిల్‌కు గద్దె విజయ్‌నేత వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేటర్ చైర్మన్ వీరప్రతి అనిల్ ను బిఎన్‌రెడ్డినగర్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. పద్మశాలి కులంలో ఉన్న లక్షలాది మంది పేద ప్రజలు చిరు వ్యాపారం కొనసాగిస్తు ఒడిదుడుకులతో జీవనం సాగిస్తున్నారని, అందుకోసం పద్మశాలీ కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిరుపేదలైన పద్మశాలీలకు ప్రభుత్వం నుంచి ఆసనివ్వాలని, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించి బ్యాంకుల ద్వారా రుణ సహాయం అందించే విధంగా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత అనిల్‌ను కోరారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకబడ్డ పద్మశాలీల అభ్యున్నతికి పాలకవర్గాలు ప్రత్యేక చొరవ తీసుకునే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హై టెక్ సిటీ పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంజి శ్రీనివాస్ నేత, డాక్టర్ మార్త రమేష్, కుల పెద్దలు గుంటి నగేష్, భోగ జగదీష్ నేత, దున్న సుధాకర్ నేత, జిల్లె రఘునేత ఉన్నారు.

# బీసీలకిచ్చిన హామీలను నెరవేరుస్తాం

### తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ బీసీల కిచ్చిన హామీలు నెరవేర్చే విధంగాపార్టీ అధిష్టానం చర్యలు తీసుకొంటుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌దీపాదాస్ మున్షీ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీ లకు ఇచ్చిన హామీలు అమలుకై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదేశించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి దీపాదాస్ మున్షీ కి బిసి ఇంటలెక్చువల్ ఫోరమ్ ప్రతినిధులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, సోషల్ జస్టిస్ పార్టీ నేతలు మంగళవారం ఉదయం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఆమె నివాసంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. నల్గొండ వరంగల్ ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమన్వయంతో ఈ వినతి పత్రం ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా బిసి ఇంటలెక్చువల్ ఫోరమ్ అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో కులగణన అంశంపై మాట్లాడుతున్న నేపథ్యంలో అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే ఆ ప్రక్రియ చేపట్టాలని దీపాదాస్ ను కోరారు. ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా తనను కలిసిన ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని



తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తోందని కూడా చెప్పారు.ఆమెను కలిసిన వారిలో ఫోరమ్ ప్రతినిధులు ప్రొ. ఇనుకొండ తిరుమలి, సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కే వి గౌడ్, ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులుకిరణ్ కుమార్ గౌడ.బిక్కి ప్రధాన కార్యదర్శి దాసరి కిరణ్, సంచార జాతుల సంఘం అధ్యక్షుడు ఒంటెద్దు నరేందర్, బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు. బీసీ జెఏసి అధ్యక్షుడు అవ్వారు వేణు, బత్తిని కీర్తిలత గౌడ్, గొలికర్ నర్సింగ్, మురళీ తదితరులు ఉన్నారు.

## నగర పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అమోఘం

### అంబర్‌పేట్ సర్కిల్ ఎంఓహెచ్ డాక్టర్ హేమలత



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : సఫాయి కార్మికుల ఐక్యతతోనే పారిశుద్ధ్యం సాధ్యమవుతుందని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికుల పాత్ర ముఖ్యమని అంబర్పేట్ సర్కిల్ ఏ ఏం హెచ్ ఓ డాక్టర్ హేమలత అన్నారు. ఈ మేరకు మంగళవారం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో మేలుకోటి పార్కు సమీపంలో పారిశుద్ధ్య కార్మికులతో స్వచ్ఛతాహి - సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటరీ సూపర్వైజర్ ఎస్ తిరుపతి నాయక్, కార్మికులతో కలిసి ఆమె బ్యానర్ తో ప్రదర్శన నిర్వహించి పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చెత్త విరివేతలో కార్మికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫుట్ పాతులు, వ్యాపార సముదాయాల వద్ద పారిశుద్ధ్యన్ని పక్కాగా అమలు చేయాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రత కార్మికుల ఐక్యత తో నే సాధ్యమవుతుందన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా కార్మికులు పారిశుధ్యం నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ ఎస్ తిరుపతి నాయక్ ఎస్ ఎఫ్ ఏ సోమయ్య సతీష్ చంద్ర అర్జున్ శ్రీనివాస్ కామేశ్వర్ మధు శ్రీనివాస్ శ్రీధర్, స్వచ్ఛత ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఏజ్ కెరీర్స్ ఫర్ న్యూ ఇండియా పెర్స్‌పెక్టివ్ టూర్ 2024

### సదస్సును విజయవంతంగా ముగించిన అరెనా యానిమేషన్



హైదరాబాద్, మేజర్ న్యూస్: దేశంలోని ప్రముఖ యానిమేషన్ ఇన్‌స్టిట్యూట్‌లో ఒకటైన అరేనా యానిమేషన్, హైదరాబాద్‌లో యువత కోసం "న్యూ ఏజ్ కెరీర్స్ ఫర్ న్యూ ఇండియా : పెర్స్‌పెక్టివ్ టూర్ 2024ను విజయవంతంగా నిర్వహించింది. సోమవారం హైదరాబాద్‌లోని కె.ఎల్.ఎన్. ప్రసాద్ ఆడిటోరియంలో ఈ సెమినార్ జరిగింది. ఈ సృజనాత్మక రంగంలో నేర్చుకునేందుకు, ఎదగడానికి ఆసక్తిగా ఉన్న 400 మందికి పైగా యువతీ యువకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నిపుణులతో తమ ఆలోచనలను పంచుకున్నారు 'పెర్స్పెక్టివ్స్'అనేది పరిశ్రమ గురించి లోపలి విషయాల గురించి తెలుసు కోవాలనుకునే వారికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది.ఇది ఔత్సాహిక విద్యార్థులకు కీలకమైన సందర్భాన్ని సూచిస్తుంది. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ రంగంలో పాల్గొనేవారిని ఆకర్షించడానికి ఈ కార్యక్రమం ప్రసిద్ధి చెందింది.యాని మేషన్, వీఎఫ్ఎక్స్,మల్టీమీడియా,గేమింగ్, వెబ్ డిజైన్‌లో కెరీర్‌లను అన్వేషించడానికి ఆసక్తి ఉన్న అనేక మంది విద్యార్థుల



కోసం ఈ కార్యక్రమం నిర్వహించబడింది. హాజరైన వారికి పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులచే ఆలోచనలను రేకెత్తించే సెషన్‌లు అందించబడ్డాయి. అలాగే అగ్రశ్రేణి యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, ఫిల్మ్ మేకింగ్ వెనుక ఉన్న క్లిష్టమైన ప్రక్రియల గురించి ఎన్నో విషయాలను విద్యార్థులు తెలుసుకోగలిగారు. హార్న్‌బిల్ స్టూడియోస్ మేనేజింగ్ డైరెక్టర్ రవి కొత్తపల్లి, గ్రీన్‌గోల్డ్ యానిమేషన్ నుండి కె.రామకృష్ణ ( వీ ఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్), జి. లక్ష్మణ్, జె. మెహర్ ప్రసాద్ తో సహా ప్రముఖ పరిశ్రమ నిపుణులు తమ అమూల్యమైన దృక్పథాలు, సాంకేతిక పరిజ్ఞానంపై లోతైన విషయాలతో ఈ కార్యక్రమానికి హాజరైన వారిని ప్రేరేపించారు. హార్న్‌బిల్ స్టూడియోస్ మేనేజింగ్ డైరెక్టర్ రవి కొత్తపల్లి "మేకింగ్ అస్పిరెంట్స్ ఇండస్ట్రీ-రెడీ ఇన్ ది వరల్డ్ ఆఫ్ విజువల్ ఎఫెక్ట్స్, యానిమేషన్, గేమింగ్" అనే అంశంపై అద్భుతమైన సెషన్‌ను అందించారు.

టిపిసిసి నూతన అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ ని గాంధీభవన్ లో కలిసి చిరు సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ఆర్గనైజషన్ సెక్రటరీ ఏఐసీసీ డేటా ఐటీ స్టేట్ కో ఆర్డినేటర్ ఎన్ను శ్రీకాంత్ రెడ్డి, కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్



## సమాజ సేవకురాలు అలీస్‌కు ఘన నివాళులు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సహృదయిని, సమాజసేవకురాలు, ప్రముఖ నర్సు మాధవరం అలీస్(86)అకాల మృతికి(సెప్టెంబర్5) మన్నా చర్చిలో ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాధవరం సుబ్బలక్ష్మి, ఇందుపల్లి చంద్రశేఖర్, విజయ్‌ప్రణీత్, అనూష, ఇందిర, ప్రవీణలు పాల్గొన్నారు. నగర గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు అలీస్ కు ఘననివాళులు అర్పించారు.



కాప్రా,మేజర్ న్యూస్ : సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ అకాడమీ డైరెక్టర్ గా నియమితులైన అమిత్ గార్గ్ ను అకాడమీలో మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అమిత్ గార్గ్ ను కలిసిన వారిలో దిల్ సుఖ్ నగర్ సాయిబాబా దేవాలయం చైర్మన్ మల్లయ్య ఉన్నారు.

# పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాల పరిశీలన

- ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి.
- సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలి.
- డయల్ 100 కాల్ కు వెంటనే రెస్పాండ్ కావాలి.
- ఏ సంఘటన జరిగినా తప్పకుండా ఎస్ఐ సందర్శించాలి.
- విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలి.
- విపిఓ వ్యవస్థను మరింత బలపరచాలి.
- ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలి.
- రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్లతో తరచూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.
- పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించాలి.
- ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలి.
- లోక్ అదాలత్ లో సాధ్యమైనంత ఎక్కువ పరిష్కరించాలి. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి.





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలనీ సిపి అనురాధ అన్నారు.వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళ వారం రోజున చిన్నకోడూరు, రాజగోపాల్ పేట పోలీసు స్టేషన్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

ప్రతి దరఖాస్తుదారునితో తప్పకుండా సంబంధిత ఎస్ఐ మాట్లాడాలనీ సూచించారు.పోలీస్ స్టేషన్ ల చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సిడి ఫైల్స్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ప్రతి కేసులో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని అన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుకు రిసిప్ట్ ఇవ్వాలని రిసెప్షన్ కు సూచించారు.

అంకితభావంతో విధులు నిర్వహించాలని,అదే సమయంలో ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని , గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ బుక్స్ తనిఖీ చేశారు, గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తుపదార్థాల వల్ల కలిగే పర్యవసానాల గురించి గురించి స్కూల్ లలో కాలేజీలలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలు అమ్మే వారిపై సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని తెలిపారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలని పేర్కొన్నారు. గ్రామాలలో మండల కేంద్రంలో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహించే వారిపై నిఘా పెంచాలని తెలిపారు ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూడాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించి ప్రజల యొక్క సాధక బాధకాలు తెలుసుకోవాలని సూచించారు. ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని తెలిపారు. నూతన చట్టాల గురించి గ్రామాలలో మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. సిబ్బంది యొక్క సాధక బాధలు అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని అన్నారు.సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. స్కూళ్లు కాలేజీలు బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో పనిచేయని సీసీ కెమెరాలు గురించి సంబంధిత వ్యాపారులు ప్రజాప్రతినిధులతో కలసి నేను సైతం ద్వారా రిపేర్ చేయించాలనీ, కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి వ్యాపారస్తులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్టికల్ వారిగా విధులు నిర్వహించే సిబ్బంది గురించి అడిగి తెలుసుకుని తగు సూచనలు సలహాలు చేశారు ప్రతి సమాచారాన్ని ఆన్లైన్ చేయాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ లో డాటా ను ఏ రోజు కా రోజు అప్డేట్ చేయాలని సూచించారు. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరగా డిస్పోజల్ చేయాలని తెలిపారు. విధినిర్వహణలో పోటీపడి విధులు నిర్వహించే వారికి ప్రతి నెల రివార్డులు అవార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సమూలంగా నిర్మూలించాలని తెలిపారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ లలో పచ్చదనం పరిశుభ్రతతో చాలా బాగున్నాయని ఇరువురు ఎస్ఐలను సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపి మధు, సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను, ఎస్బిఐ ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్ గౌడ్, రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీఓ 25ను వెంటనే రద్దు చేయాలి

బెజ్జంకి,సూర్యన్యూస్: ప్రాథమిక పాఠశాలల మునుగడకు విఘాతం కలిగించేల ఇటీవల ప్రభుత్వం తీసువచ్చిన జీఓ 25ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఎస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ మంగళవారం డిమాండ్ చేశారు.ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిని నియమించి స్కావెంజర్స్ నిధులు విడుదల చేయాలని అలాగే ఎస్.జి.టి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు.ఎస్టీయూ మండలాధ్యక్షుడు నారోజు శంకరాచారి,ప్రధాన కార్యదర్శి రామంచ రవీందర్, శ్రీదేవి,ధనలక్ష్మి పాల్గొన్నారు.



## 26న తెలంగాణా ఉద్యమ నేత కోదండరాంకు సన్మానం



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని పబ్లిక్ సర్వెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎన్జీవో భవన్) లో జిల్లా ఉద్యమకారుల ఆధ్వర్యంలో మంగళ వారం రోజున సమావేశమై తెలంగాణ ఉద్యమ సూర్యుడు, ఉద్యమ సేనాని, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా ఉండి,తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటులో కీలకంగా పనిచేసిన ప్రొఫెసర్ కోదండరాంకి యం ల్ సి పదవి రావడం సంతోషకారం అని అన్నారు. నూతన యం ల్ సి గా ప్రమాణ స్వీకారం పొందిన కోదండరాంకు ఈ నెల 26 న సాయంత్రం ఐదు గంటలకు ఎన్జీవో భవన్ లో సిద్దిపేట జిల్లా ఉద్యమకారులచే ఆత్మీయ సభను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి జిల్లా ఉద్యమకారులు, కార్మికులు,కర్షకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాలు, కళాకారులు, విద్యార్థి, నిరుద్యోగులు,సబ్బండ వర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆత్మీయ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు పెద్దిరాజు, విక్రం రెడ్డి, అందే ప్రవీణ్, కొండి మల్లారెడ్డి, కనక చంద్రం, శ్రద్ధానందం, చంద్రబాను,మధుసూదన్ రెడ్డి, రాజు, కీసర స్వామి, శ్రీహరి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రతకు సహకరించాలి

**మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : స్వచ్ఛతా హి సేవాలో భాగంగా జిల్లా కేంద్రంలోని కోమటి చెరువు పైన కమిషనర్ అశ్రిత్ కుమార్ మంగళ వారం రోజున మార్నింగ్ వాకర్స్ తో పాటు మున్సిపల్ సిబ్బంది చెత్తను తొలగించారు. ప్రతి ఒక్కరూ చీపుర్లు పట్టి కట్టపై నడుస్తూ చెత్తను,ఎండుటాకులు,పేపర్ లను ఊడ్చి చెత్తను తొలగించటం జరిగింది.నడకదారి పైన అక్కడ మొలిచిన పిచ్చి మొక్కలు తొలగించారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం నడక ద్వారా మన ఆరోగ్యాన్ని ఎలా మెరుగు పరుచుకుంటున్నామో ప్రతి రోజూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటు స్వచ్ఛతను పాటిద్దాం అన్నారు.నడక మన ఆరోగ్యానికి మంచిదని పట్టణ పరిశుభ్రత మనందరికీ మంచిదన్నారు. ఎక్కువ చెత్తను తొలగించిన వారికి స్ట్రాబెర్రీ మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లు,మార్నింగ్ వాకర్స్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దేవీ నవరాత్రోత్సవాల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళ వారం రోజున శ్రీ దేవీ.నవరాత్రోత్సవాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కుమ్మరి సురేష్, ప్రధాన కార్యదర్శిగా నేరండ్ల నవీన్, ఉపాధ్యక్షులుగా కూచంగారి నరేష్, పిట్ల నాగరాజు, చిటుకుల అజయ్,గొట్టం సంజీవ్, సుతారి పరశురాములు కార్యదర్శులుగా నక్క సాయికుమార్, ముక్కపల్లి రాజు,చల్లూరి అరుణ్ కుమార్,కమ్మరి నందు, కోల నవీన్ కోశాధికారిగా గొల్ల విజయ్ కుమార్ పూజా ప్రముఖ్ కమ్మరి స్వామి, కోల పృథ్వీ రాజ్ అన్నదాన ప్రముఖ్ కమ్మరి కుమార్, కమ్మరి స్వామి సా%శీ%స్కృత ప్రముఖ్ గొట్టం స్వరూప, నందిని డ్యాన్స్ మాస్టర్, శోభ యాత్ర ప్రముఖ్ గంజి కొండల్ రెడ్డి, మొగుళ్ళ ఐలయ్య, పెద్దకుర్మ కరుణాకర్ రక్షణ ప్రముఖ్ మొగుళ్ళ రాజు, మొగుళ్ళ గౌరీ శంకర్, కూచంగారి మల్లేష్, నర్మాల మధు, దుబ్బరాజోళ్ళ శ్రవణ్ భజన ప్రముఖ్ సత్తు బాల్ రెడ్డి, చీమల ఎల్లం, కాస రాజు, ఏలుముల మధు ప్రచార ప్రముఖ్ ఏలుముల రాజు, నెరండ్ల వీరేశం, అస్క స్వామి, కోల విజయ్ కుమార్ గౌరవ సలహాదారులు పూర్వ అధ్యక్షులు వైదిక నిర్వాహకులు విటాల రాజపున్నయ్య శర్మ . ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.భక్తి భావాలతో తొమ్మిది రాత్రులు అమ్మవారి సన్నిధిలో నిర్వహించే కార్యక్రమాలు గ్రామస్తులందరు తిలకించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సూచించారు.

# బీఆర్ఎస్ వాళ్ళను నిలదీస్తే మమ్మల్ని గుండాలుగా చిత్రీకరిస్తున్నారు

**-హరీష్ రావు, కేటీఆర్ గతంలో లక్షల కోట్లకు కుంభకోణం చేశారు**

**-అడ్రస్ లేని వాళ్ళు తెలంగాణ సాధించామని చెప్పుకుంటున్నారు**

**-ఎమ్మెల్యే సునీత రెడ్డి ఇంటి పై దాడి అనేది ఇష్యూ కాదు చిన్న సమస్యకు హరీష్ రావు రావాల్సిన అవసరం లేదు**



నర్సాపూర్ : మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ వాళ్ళను నిలదీస్తే మమ్మల్ని గుండాలుగా చిత్రీకరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులను వాడుకొని బీఆర్ఎస్ నాయకులు నియంత పాలన సాగించడమే కాక హరీష్ రావు కేటీఆర్ గతంలో లక్షల కోట్ల కుంభకోణం చేశారని హరీష్ రావు కేటీఆర్ 50 యూట్యూబ్ ఛానల్ ను మెయింటైన్ చేస్తున్నారని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పదేళ్ల పాలనలో దోచుకు తిన్నారని నర్సాపూర్ లో పార్టీలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉంటారని సిద్దిపేట రాజకీయాలపై దృష్టి పెట్టాల్సి ఉంటుందని శివంపేట మండల పరిధిలోని గోమారం గ్రామంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఇంటిపై దాడి అనేది ఇష్యూ కాదని చిన్న సమస్యకు హరీష్ రావు రావాల్సిన అవసరం లేదు హరీష్ రావు ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారనీ గతంలో కాంగ్రెస్ కార్యకర్తల పైన బీఆర్ఎస్ దాడి చేయలేదా అని ఆయన అన్నారు. గత 40 సంవత్సరాల నుండి సిద్దిపేటలో హరీష్ రావు ది రాజకీయం నడుస్తుంది గతంలో బ్రాహ్మణ కుటుంబాన్ని నడిరోడ్లో నరికి చంపినప్పుడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ మంత్రి హరీష్ రావు ఏం చేశారని అదేవిధంగా మాసాయిపేటలో 18 మంది చిన్నారులు చనిపోతే బీఆర్ఎస్ ఒక్క నాయకుడు రాలేదని ఆయన మండిపడ్డారు. పెద్ద స్థాయి లీడర్లు మంత్రులు ఎమ్మెల్యేలు మాట్లాడలేని స్థితికి కేసిఆర్ నియంత పాలన లో దిగజార్చాడని అంతేగాక హైదరాబాద్ ను ధ్వంసం చేసింది బీఆర్ఎస్ పార్టీ కాదా అని అడ్రస్ లేని వాళ్ళు తెలంగాణ సాధించామని చెప్పుకోవడం సిగ్గుచేటని నర్సాపూర్ ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలిచిన మదన్ రెడ్డి మరల ఎమ్మెల్యేగా నిలబడితే గెలిచేవాడని మదన్ రెడ్డి లాంటి వాళ్ళను ఎంతో మందిని బొంద పెట్టారని ఆయన అన్నారు. వర్క్ బోర్డ్ అసైన్మెంట్ గవర్నమెంట్ భూములను బీఆర్ఎస్ ముఖ్య నాయకులు స్వాహా చేశారని బావబామ్మర్దులను టార్గెట్ చేయవలసిందిగా కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిస్తున్నానని 10 సంవత్సరాలు వెంటాడి బీఆర్ఎస్ అరాచకాలను గమనించి అధికారంలోకి వచ్చామని హరీష్ రావు కేటీఆర్ అరాచకాలను బయటకు తీసే టైం వచ్చిందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లో మదన్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సుహాసిని రెడ్డి , రవీందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు సుజాత, లలిత నర్సింగ్ నాయక్ , వినోద, నాయకులు శ్రీనివాస్ గుప్తా, గుర్రాల మల్లేశం, బండారి గంగాధర్, రిజ్వాన్, హబీబ్ ఖాన్, డి ఆంజనేయులు గౌడ్, రుస్తుంపేట అశోక్, రాధాకృష్ణ గౌడ్, ఎద్దు మలేష్ యాదవ్ , ఉదయ్ కుమార్, రెడ్డిపల్లి అశోక్ గౌడ్, రషీద్, అజ్మత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

**ఏం ఎల్ సి యాదవరెడ్డి**



కొండపాక మేజర్ న్యూస్ : సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని ఉమ్మడి మెదక్ జిల్లా ఏం ఎల్ సి డా. యాదవరెడ్డి అన్నారు. ఈరోజు కొండపాక మండలం కి చెందిన అయిదుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన చేతులమీదుగా బి ఆర్ ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు కొండపాక మండలం కి చెందిన 5 గురు నిరుపేదలు గతంలో అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకోగా వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా దుద్దెడ గ్రామానికి చెందిన కాట కిష్టయ్య కు 23,500, పెద్ది రాజమణి కి 5000, జప్తి నాచారం గ్రామానికి చెందిన ముత్యాల లింగవ్వకు 9000, చింతల రాములు కి 7500, ముత్యాల కనకయ్యకు 60000 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఎవరైనా నిరుపేదలుగా ఉండి అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటే సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి పొందే అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి గారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, నాయకులు జప్తి నాచారం ఉప సర్పంచ్ నర్సింలు, పెద్ది మల్లేశం, కాట కిష్టయ్య, ముత్యాల రాజు, గాదగోని రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంతో 'స్వచ్ఛ భారత్' చేపట్టండి

**గీతం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు డబ్బింగ్ కళాకారుడు రాజు పిలుపు : ఘనంగా 'ఎన్ఎస్ఎస్ డే'**





పటాన్ చెరు మేజర్ న్యూస్. బీ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం. (ఎన్ఎస్-ఎస్) వాలంటీర్లు శాస్త్రీయ దృక్పథంతో చేపట్టి, నిబద్ధతతో చురుకుగా పాల్గొనాలని ఐదు నంది అవార్డుల గ్రహీత, ప్రముఖ డబ్బింగ్ కళాకారుడు ఆర్.సీ.ఎం. రాజు పిలుపునిచ్చారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని జాతీయ సేవా పథకం మంగళవారం నిర్వహించిన 'ఎన్ఎస్.ఎస్ దినోత్సవం'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను లాంఛనంగా ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ, తన కళాశాల రోజులు, ఎన్ఎస్-ఎస్, ఎన్ సీసీ లో తన అనుభవనాలను గుర్తుచేసుకున్నారు. వాలంటీర్లను సమాజంలో ప్రత్యేకమైన వ్యక్తులుగా ఎన్ఎస్ఎస్ నిలబెడుతుందని చెబుతూ, సమాజ సేవ ప్రాముఖ్యతను వివరించారు. తాను డబ్బింగ్ చెప్పిన కల్కి తంగళన్ వంటి సలు సినిమాలలోని డైలాగ్ లను చెప్పి విద్యార్థులను ఉత్సాహపరిచారు. పునర్వినియోగించ దగ్గ వస్తువులను ఎంచుకోవడం ద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. 'శుభ్రత నాగరికతకు చిహ్నమంటూ, దానిని మనమంతా పాటిద్దామనే ప్రతినబూనాలని రాజు ఉద్బోధించారు.

గీతం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ పీవీ నాగేంద్రకుమార్ అధికారికంగా వేడుకలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించగా, అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు మాట్లాడుతూ, ఇతర విద్యార్థులకు ఆదర్శవంతంగా ఉండేలా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మసలుకోవాలని, సశ్శీలత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణం, నిస్వార్థతలు తమ పని విధానంలో ప్రతిబింబించాలని సూచించారు. గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ మాట్లాడుతూ, ఎటువంటి. పరిస్థితులు, ఏ సమయం అనేది చూడకుండా, సమాజ సేవలో ఎల్లవేళలా గీతం ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు. ముందుంటారంటూ, సాధారణ ఎన్నికలలో వెబ్ క్యాస్టింగ్ వంటి కొన్ని సేవా కార్యక్రమాలను ఆయన గుర్తుచేశారు.

ఎన్ఎస్ ఎస్ గీతాలాపనతో అరంభమైన కార్యక్రమం, కార్యక్రమ సమన్వయకర్త భార్గని వందన సమర్పణతో పాటు పలు సాంస్కృతిక ప్రదర్శనలతో ముగిసింది. వాలంటీర్లలో సేవా స్ఫూర్తిని, వారి వ్యక్తిగత ఎదుగుదలను పెంపొందిస్తూ ఈ వేడుక విజయవంతమైంది.

# ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్‌గా శ్రీదేవి బాధ్యతలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ గా శ్రీదేవి మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు.ఆమె మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై బొల్లారం రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఫలితాల సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేసి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని ఆమె కోరారు. పాఠశాలకు ప్రిన్సిపల్ గా రావడం పై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంటల నమోదు ప్రక్రియను పరిశీలించిన: డీఏఓ రాధిక



బెజ్జంకి,సూర్యన్యూస్:మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామంలో పంటల నమోదు ప్రక్రియను మంగళవారం డీఏఓ రాధిక క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు.పత్తి పంటలో ఆశించిన రసం పీల్చు పురుగు,ఆకు మచ్చ తెగుళ్ల నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని డీఏఓ సూచించారు.ఏఓ సంతోష్,ఏఈఓ రచన పాల్గొన్నారు.

# బిజెపి గీతా సెల్ జిల్లా కో కన్వీనర్‌గా అన్నేబోయిన ఆశాగౌడ్

మిరుదొడ్డి , మేజర్ న్యూస్ : బిజెపి గీతా సెల్ జిల్లా కో కన్వీనర్‌గా మిడిదొడ్డి మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన అన్నేబోయిన ఆశాగౌడ్ ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంపి మాధవ నేని రఘునంధన్ రావు సహకారంతో గీతా సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పటేల్ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నాపై నమ్మకంతో నన్ను ఎన్నుకున్నందుకు ఎల్లవేళలా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో కార్మికులకు పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికకు సహకరించిన బీజేపీ పార్టీకి. ఎంపి మాధవ నేని రఘునంధన్ రావుకు.,గీతా సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పటేల్ వెంకటేష్ గౌడ్ కు ఒబిసి రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేశ్ గౌడ్. రాష్ట్ర కొ కన్వీనర్ కిరణ్ కుమార్ గౌడ్ కు.మిరుదొడ్డి మండల నాయకులతో పాటు దుబ్బాక నియోజకవర్గం బీజేపీ పార్టీ కుటుంబ సభ్యులకు పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# నగరంలో కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు

## జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి కాటా అధికారులకు ఆదేశం



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : హైదరాబాద్ నగరంలో కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా నియంత్రించడంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి అధికారులు, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ల సమన్వయంతో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసులు ప్రబలకుండా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టారు. ప్రతి పి.హెచ్.సి, బస్తీ దవాఖానా, ప్రభుత్వ ఆసుపత్రులలో డెంగ్యూ కు సంబంధించిన పరీక్షలు చేసి 24 గంటల్లో పాజిటీవ్/నెగిటీవ్ వివరాలను ప్రజలకు అందిస్తున్నారు. సంబంధితుల ఫోన్లకు వాట్సప్ మెసేజ్ పంపిస్తున్నారు. గుర్తించిన కేసులకు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చికిత్స లు అందిస్తున్నారు. నగరంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడంతో పాటు యాంటీ లార్వా ఆపరేషన్ లు, ఫాగింగ్, పైరిత్రమ్ రసాయనాలను స్ప్రే చేయడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతు ంది. వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి కాలనీలలో ఇంటింటికి వెళ్లి విస్తృాఎత ప్రచారం చేయడంతో డెంగ్యూ కేసులు తగ్గుముఖం పట్టాయని చెప్పవచ్చు. గత మూడు సంవత్సరాల నుండి కేసులను గుర్తించిన ఏరియాలను హాట్ స్పాట్ గా గుర్తించి వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగింది. ప్రజలు దోమల వ్యాప్తిని నివారించడంలో భాగంగా ఇళ్లలో నీరు నిల్వ ఉండే డ్రమ్ లు, కుండలు, ఓవర్ హెడ్ ట్యాంక్ లలో ఉండే నీటిని కనీసం వారానికి ఒక సారి తొలగించి శుభ్రంగా కడిగి ఆరబెట్టిన తర్వాత నీటిని నింపుకొని వాడుకున్నట్లైతే డెంగ్యూ, మలేరియా మొదలగు జబ్బులు రాకుండా నివారించవచ్చని పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా పూల కుండీలు, కూలర్ లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, మంచి పౌష్టికాహారం, ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ ఫ్రూట్స్ తీసుకోవాలి. ప్రజలు పరిశుభ్రతతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, వైరల్ ఫీవర్స్ తదితర వ్యాధులకు గురైతే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి పరీక్షలు చేసుకుని తగిన చికిత్సలు పొందాలని జిహెచ్ఎంసి వైద్యాధికారులు నగర ప్రజలను కోరారు.

# శ్రీ తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీకి పాల్పడుతున్న అధికారులను తక్షణమే విధుల నుంచి తొలగించాలి

**●అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ ● శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర ఒక్కరోజు దీక్ష ● కలియుగ వెంకటేశ్వర స్వామి వారి భక్తులందరు పాల్గొనాలి**

డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; తిరుమల లడ్డు పవిత్రత ను కాపాడాలని, భక్తులకు కలిగిన అనుమానాలను నివృాఎత్తి చేయాలనీ, దొషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ రేపు బుధవారం నామాలగుండు లోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో లాస్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో చైర్మన్ శ్రీ నోముల ప్రకాష్ రావు సహకారం తో ఒకరోజు దీక్ష చేయనున్నట్లు అధ్యక్షులు శ్రీ గుర్రం పవన్ కుమార్ గౌడ్ నేడు విడుదల చేసిన పత్రిక ప్రకటన లో తెలిపారు. ..... ప్రతి ఏడు వచ్చే వైకుంఠ ఏకాదశి రోజున ఆ స్వామి వారిని దర్శించుకో కుండా ఉండలేమాని అయన వివరించారు..ప్రపంచంలోనే ఎంతో ప్రసిద్ధి పొందిన తిరుమల స్వామి వారి లడ్డు తయారీలో అపవిత్రం జరిగిందని ఆరోప ణలు రావడం ఎంతో దురదృాష్టం.... భక్తుల మనోభావాలు దెబ్బ తినే విధంగా జరుగుతున్న ప్రచారం పై తిరుమల అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఎంతయినా ఉంది... జరుగుతున్న ప్రచారం పై తిరుమల అధికారులు శాస్త్రోత ంగా శాంతి హోమాలు చేసుకుంటూ, సంప్రోక్షణ కార్యక్రమం చేయడం తో చేతులు దులువుకుంటున్నారు, కానీ ఈ చర్యలకు సహకరించిన అధికారులను తక్షణమే విధుల నుంచి తొలగించి కఠినంగా శిక్షించాలని పవన్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.... ఈ చర్యను కండిస్తూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన




ప్రయాచిత్తా దీక్ష కు తాము పూర్తి మద్దతు ఇస్తునట్లు అయన పేర్కొన్నారు.

# 10వ తరగతి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకై అవగాహన సదస్సు





హైదరాబాద్ మేజర్ న్యూస్ : దిల్ సుఖ్ నగర్ నారాయణ పాఠశాల విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కెరియర్ ఒరియెంటేషన్ సెమినార్ నిర్వహించారు . నేటి పోటి ప్రపంచంలో విద్యార్థులు ఎలా స్థిరపడం అని సతమతవవుతూ, సందిగ్ధంలో జీవిస్తున్న 10 వ తరగతి విద్యార్థులకు దిల్ సుఖ్ నగర్ నారాయణ విద్యాసంస్థ. యాజమాన్యం కెరియర్ ఒరియెంటేషన్ సెమినార్ ని ఎ.జి. ఎం. హేమాంబర్ ఆద్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సదస్సుకు పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ కుమార్ , ఎ.ఒ. కిరణ్ మేడమ్ , మరియు ముఖ్య అతిధులుగా రాధాకృాఎష్ణ కళాశాల బిన్ , పాఠశాల జి.యమ్, కె.గోపాల్ రెడ్డి , మరియు గౌరవ అతిథులుగా విజయ్ టికె , ఆర్ అండ్ హెడ్, (కో స్కూల్స్), పద్మ రాణి (నారాయణ బైపిసి డీన్ ) హజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల, వారి తల్లి దండ్రుల సందేహాలను పాఠశాల ప్రిన్సిపల్ అనిమార్ మరియు అధ్యాపక బృాఎందం స్పష్టమైన, సమాధానాలను అందించారు

# ఐజి కాలనీ ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టిన కార్పొరేటర్



కాప్రా,మేజర్ న్యూస్..సోమవారం రాత్ర కురిసిన వర్షానికి చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐజి కాలనీ వంతెన వద్ద కల్వర్టులో నీటీ ప్రవహం ఎక్కువై వర్షపు నీరు రోడ్డు పైన ప్రవహించింది. దీంతో స్థానికులు కార్పోరేటర్ బొంతు శ్రీదేవికి సమాచారం అందించటంతో వెంటనే స్పందించిన అమె జిహెచ్ ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు,యుజిడి బృాఎందంతో పనులు చేపట్టారు. కల్వర్టు లో జెసిబి సహాయంలో చెత్తా చెదారంను తొలగించి,చుట్టుప్రక్కల ఉన్న చెట్లు మట్టి వ్యర్థాలను తొలగించి నాలాలో నీరు సాఫీగా ప్రవహించేలా పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐజికాలనీ అధ్యక్షులు ముత్యాలు,కాలనీ ప్రతినిధులు నజీర్,వెంకట్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్,రాజుగౌడ్,గోపాల్,హీరాలాల్ నాయక్,గణేష్ గౌడ్,సదానంద్,భానుచందర్,శ్రీను ,మురలీ గౌడ్ పాల్గొన్నారు.

# ఫార్మా సైంటిస్టు చామర్తి వేదానంద శర్మ ఇకలేరు



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ముషీరాబాద్లోని జవహర్నగర్కు చెందిన ఫార్మా సైంటిస్టు చామర్తి వేదానంద శర్మ (73)ఇక లేరు. 22న ఆదివారం రాత్రి గం.11.30 హఠాత్తుగా తీవ్రగుండెనొప్పి రావడంతో స్థానిక ఆసుపత్రికి కుటుంబసభ్యులు తరలించారు. మార్గమధ్య లోనే ఆయన తుదిశ్వాస విడచారు. వేదానంద శర్మ బాలానగర్ ఐడీపీఎ ల్లో సైంటిస్టుగా సుమారు 20యేళ్ళపాటు సేవలు అందించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేశ్, బీజేపీ నేతలు చందు,రాజ్మోహన్, స్థానిక కాంగ్రెస్ నేత సంజీవ్రెడ్డి, కవి దీవి సుబ్బారావు, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ టి.గౌరీశంకర్ తదితరులు వేదానంద శర్మ అంతిమయాత్రలో పాల్గొని నివాళులు అర్పించారు. ఆయన హఠాన్మరణం పొందడం బాధాకరమని సంతాపం వ్యక్తం చేసారు. వేదానంద శర్మ సోదరులు చామర్తి వాణీశ్వరశాస్త్రి, వాచస్పతిలు మాట్లాడుతూ ఫార్మా సైంటిస్టుగా వేదానంద శర్మకు మంచి కీర్తి ఉందని అన్నారు. జహీరాబాద్, షోలాపూర్ తదితర ప్రాంతాల్లో ఫార్మా కంపెనీల ఏర్పాటుకు వేదానంద శర్మ విలువైన సూచనలు అందించాడని తెలిపారు. వేమనారెడ్డి వికారాబాద్లో ఫార్మా కంపెనీ ఏర్పాటుకు వేదానంద శర్మ విలువైన సలహాలు అందించారని తెలిపారు. ఆంగ్ల భాషై వేదానంద శర్మకు మంచి పట్టు ఉందని చామర్తి సోదరులు తెలిపారు.. సైంటిస్టు, మంచి వ్యక్తిత్వం, మితభాషి, సహృదయుడు వేదానంద శర్మ అని ఎమ్మెల్యే ముఠాగోపాల్ నివాళులు అర్పించారు.

# రాష్ట్ర జాతీయ-అంతర్జాతీయ ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు ప్రొత్సాహం-క్రీడా అధికారి సుధాకర్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ సూచనలమేరకు రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ప్రోత్సహించడానికి దరఖాస్తులను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా యువజన,క్రీడా అభివద్ధి అధికారి సుధాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు తమ క్రీడా ప్రతిభకు సంబంధించిన వివరములను ,సర్టిఫికేట్లు,ఆధార్ కార్డు,రెండు పాస్ పోర్టు సైజ్ ఫోటోలను దరఖాస్తుకు జతచేసి వారి కార్యదర్శులు,శిక్షకులు,వ్యాయామ ఉపాధ్యాయులద్వారా ధృవీకరించి నేడు సెప్టెంబరు,25వ తేది సాయంత్రం5.00 గంటలలోపు జింఖానా గ్రౌండ్స్లోని జిల్లా యువజన,క్రీడా కార్యాలయంలో సమర్పించాలని ఆయన తెలిపారు. ఇతర వివరములకు ఎస్.రవి మొబైల్ నెం.9293312848,రేయ్ శ్రీనివాస్ మూర్తి మొబైల్ నెం.9985348889ను సంప్రదించాలని ఆయన కోరారు.

# అర్హులైన నిరుద్యోగ యువత శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి-జిల్లా అధికారి ఇలియాజ్ అహ్మద్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన కార్యక్రమంద్వారా అల్ప సంఖ్యాక వర్గానికి చెందిన విద్యావంతులైన నిరుద్యోగ మైనార్టీ యువతకు శిక్షణ, ఉపాధి,ప్లేస్మెంట్ ప్రొగ్రామ్ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాజ్ అహ్మద్ ఓ ప్రకటనలో తెలిపారు. ముస్లింలు,బౌద్ధులు,పార్సీలు,సిక్కుల,జైనులకు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియేట్తో గుర్తింపు పొందిన అనుబంధించబడిన ప్రముఖ శిక్షణా సంస్థలద్వారా వివిధ వృత్తి పరమైన అలాగే ఐ.టి. నైపుణ్యాలలో ఉచిత స్వల్పకాలిక నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందించబడుతుందని ఆయన పేర్కొన్నారు. స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఏడ్యుకేషన్ డిపార్టుమెంట్ ఆఫ్ ఏంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ మొదలైన వాటితో అనుబంధాల గుర్తింపు ఉన్న ఏదైనా ఇతర ప్రభుత్వ సంస్థ,పిల్లలు,బంధువులకు జీవనోపాధికోసం సంపాదించే కొద్ది మందికి ప్రభుత్వ,ప్రైవేట్ రంగాల్లో సరైన ఉద్యోగాలు పొందడానికి,స్వయం ఉపాధి వ్యవస్థాపకత కేంద్రాలు,క్రియాశీల యూనిట్లను ఏర్పాటు చేయడానికి వారికి నైపుణ్యంతో కూడిన శిక్షణ పొందడం,ఈ కింది డిమాండ్ ఆధారిత వృత్తిపరమైన నైపుణ్యాలు,కోర్సుల్లో నైపుణ్య అభివృద్ధి శిక్షణను అందించడానికి రాష్ట్రంలోని శిక్షణ సంస్థల నుంచి టిజిఎంఎఫ్సీ ప్రతిపాదనలను ఆహ్వానిస్తుంది,కోర్సుల వ్యవధి 3నుంచి 6 నెలలవరకు ఉంటుందని ఆయన తెలిపారు. శిక్షణ సంస్థలు ప్రతిపాదనలను నాంపల్లి పబ్లిక్ గార్డెన్లోగల హజ్ హౌజ్ రజాక్ మంజిల్ వి.సి. అండ్ మేనేజింగ్ డైరెక్టర్,5వ అంతస్థు,టిజిఎంఎఫ్సీ ప్రధాన కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలను దరఖాస్తు ఫార్మాట్ హైదరాబాద్లోని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించవచ్చని,మరింత సమాచారంకోసం మొబైల్. 040-23244501 అనే నెంబర్ను సంప్రదించాలని ఆయన కోరారు.



## సహాయం

వత్స కన్వీనర్,వెస్సో ట్రస్టు అధ్యక్షులు బంగారు తాతారావు బృందం చే విజయవాడ, ఖమ్మంలో వరద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహకారం, నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు. -ముషీరాబాద్,మేజర్న్యూస్

# హైదరాబాద్‌లో గోల్ఫ్ టోర్నమెంట్




- ఈనెల 26 నుంచి 29వ తేదీ వరకు
- తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 2024
- 126 మంది గోల్ఫర్లు రాక
- ప్రైజ్ మనీ కోటి రూపాయలు

జబ్బిహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాదు గోల్ఫ్ అసోసియేషన్ (హెచ్జీఏ), ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పీజీటీఐ) ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి 29వ తేదీ వరకు 'తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 2024' ను హైదరాబాదు గోల్ఫ్ క్లబ్‌లో నిర్వహించనున్నట్లు ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పీజీటీఐ) సీఈవో ఉత్తమ్ సింగ్ ముండి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి రూపాయలు ప్రైజ్ మనీ గల ఈ ఈవెంట్ ప్రో-యామ్ ఈవెంట్ ఈనెల 25న జరగనుందని చెప్పారు. ఈ టోర్నమెంట్‌లో 126 మంది గోల్ఫర్లు (123 ప్రొఫెషనల్స్, 3 ఔత్సాహికులు) పాల్గొంటారన్నారు. ఈ టోర్నమెంట్ ఐజీపీఎల్ (ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్) ప్రెజెంటింగ్ పార్ట్‌నర్‌గా, తెలంగాణ టూరిజం అసోసియేట్ పార్ట్‌నర్‌గా, డీఎస్ఆర్ బిల్డర్స్ పవర్డ్ బై పార్ట్‌నర్‌గా, హోస్ట్ వేదిక హైదరాబాదు గోల్ఫ్ అసోసియేషన్‌గా, బాలెంటైన్స్ అధికారిక భాగస్వామిగా ఉన్నాయన్నారు. ఈ ఈవెంట్‌కు 2015 నుంచి తెలంగాణ ప్రభుత్వ మద్దతు ఉందన్నారు. ఈ ఈవెంట్‌లో టాటా స్టీల్ పీజీటీఐ ర్యాంకింగ్ లీడర్ వీర్ అహ్లావత్, మను గందాస్, ఉదయన్ మానే, శౌర్య బిను, కరణ్ ప్రతాప్ సింగ్ తదితర భారతీయ ఆటగాళ్ళు పోటీలో ఉన్నారు. అంతర్జాతీయ ఆటగాళ్ళు చెక్ రిపబ్లిక్‌కు చెందిన స్టెపాన్ డానెక్, బంగ్లాదేశీయులు జమాల్ హొస్సేన్, బాదల్ హొస్సేన్, ఎండీ అక్బర్ హొస్సేన్, శ్రీలంకకు చెందిన ఎన్ తంగరాజా, కే ప్రబాగరన్, అండోరాకు చెందిన కెవిన్ ఎస్టీవ్ రిగైల్, నేపాల్‌కు చెందిన సుబాష్ తమంగ్, కెనడాకు చెందిన సుఖరాజ్ సింగ్ గిల్, దక్షిణ కొరియాకు చెందిన కెఇమ్ ఇన్, , జపాన్‌కు చెందిన మకోటో ఇవాసాకి, అమెరికన్ డొమినిక్ పిక్సిరిల్లో తదితరులు ఉన్నారన్నారు. హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెషనల్స్ మొహమ్మద్ అజర్, హార్దిక్ ఎస్ చావ్లాతో పాటు ఔత్సాహికులు సంకీర్త్ నిడదవోలు, విలోక్ గద్వాల్, అదిత్ అహ్లువాలియా ఉన్నారని చెప్పారు.తెలంగాణలో గోల్ఫ్ టూరిజం సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు ఈ టోర్నమెంట్ ఒక వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, హైదరాబాదు గోల్ఫ్ అసోసియేషన్ ప్రోత్సాహంతో 212 ఎకరాల విస్తీర్ణం, 18 హోల్స్, 6017 గజాల, పార్-70 లేఅవుట్‌ను అందిస్తుందన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఒక వారంలో అద్భుతమైన హెచ్జీఏ గోల్ఫ్ కోర్స్‌ను ప్రపంచ స్థాయి గోల్ఫ్ గమ్యస్థానంగా ప్రచారం చేయడంలో ఈ టోర్నమెంట్ ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా భారత్ గోల్ఫ్ ప్రైవేట్ లిమిటెడ్

మానవ్ జైని మాట్లాడుతూ గత దశాబ్దంలో దక్షిణ భారతదేశంలో పీజీటీఐ మార్క్యూ ఈవెంట్‌లలో ఒకటైన తెలంగాణ గోల్కొండ మాస్టర్స్‌కు భాగస్వామి అయినందుకు గర్వంగా ఉందన్నారు. గేమ్‌ను అభివృద్ధి చేయడంలో మా నిబద్ధతను ప్రదర్శించడానికి ఈ అసోసియేషన్ మాకు గొప్ప అవకాశాన్ని అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బీవీకే రాజు మాట్లాడుతూ తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ గోల్ఫ్ టోర్నమెంట్ 10వ ఎడిషన్ ను హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. 2015లో ప్రారంభించబడిన, ప్రతిష్టాత్మకమైన టోర్నమెంట్ పీజీటీఐ సర్క్యూట్‌లో ఒక ముఖ్యమైన భాగంగా అభివృద్ధి చెందిందన్నారు. ఇది దేశ, విదేశాల నుంచి అత్యుత్తమ ప్రొఫెషనల్ గోల్ఫ్ క్రీడాకారులను ఆకర్షిస్తుందన్నారు.

## ఎపిలో ప్రొఫెసర్‌పై దాడి చేసిన శాసనసభ్యులపై చర్యలు తీసుకోవాలి : దళిత బహుజన పార్టీ



హైదరాబాద్/మేజర్ న్యూస్ :డా. బిఆర్అంబేద్కర్ ను అవమానించిన టీడీపీ మ్మెల్యే. దాడిచేసిన జెనసేన మ్మెల్యే పంతం నానాజీలు చేసిన దాడి ఘటనల పై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని దళిత బహుజన పార్టీ. జాతీయ అధ్యక్షులు. సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం నగరం లో నిర్వహించిన మీడియా సమావేశం లో కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ.చట్ట సభ ల రూపశిల్పి .బాబాసాహెబ్ డాక్టర్. అంబేద్కర్ పట్ల ఉదేశ్యం పూర్వకంగా అవమానం చేసిన రఘురామ కృష్ణ రాజు. జెనసేన మ్మెల్యే పంతం నానాజీ లను ఆయా పార్టీలు, ప్రభుత్వం తగిన చర్యలు సీఎం. చంద్రబాబు నాయుడు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకోకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.దళితులు ప్రతి ఘటన కు సిద్ధం కావాలని.అంబెద్కర్ ను అవమాన పర్చిన వీరికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపు ఇచ్చారు.ఉండి నియోజకవర్గం లోని ఏలూరు పాడు గ్రామం లో దళిత వాడ పై పోలీలు, రెడ్లు నిత్యం దాడులు చేయడం అత్యంత దారుణం అన్నారు. రాష్ట్ర%శీ% లో వంద రోజుల చంద్రబాబు. బీజేపీ పాలన లో శాంతి భద్రతలు లేవని దళితులకు రక్షణ లేదని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ ఇద్దరూ మ్మెల్యే ల పైన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసికోకపోతే బాబు. పవన్ ల పైన దళిత జాతి నిరసన. ఆందోళన. తిరుగుబాటు చేస్తామని కృష్ణ స్వరూప్ ప్రకటించారు.బాధ్యత గల ప్రజా ప్రతినిధులు గా ఉండి రౌడీ లు చెలరేగిపోవడం దారుణం అన్నారు. రాష్ట్ర%శీ%లో దళితుల పైన దాడిచేసిన వారిపైన ప్రతి దాడులకు సిద్ధం కాకపోతేతమకు భవిష్యత్తు లేదన్నారు. ఇక ఎంత మాత్రం సహించలేమన్నారు. సమావేశం లో దళిత బహుజన పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ఉప్పాడ రామచంద్రరెడ్డి. పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్. %+ఖ% బాబు. పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు రాచూరి. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### బీఆర్ఎస్ నాయకులు రవీందర్ యాదవ్



చందానర్, మేజర్ న్యూస్ : తెలంగాణ భవన్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశానికి హాజరై విజయవంతం చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు విద్యార్థి నాయకులకు బి ఆర్ ఎస్ అభిమానులకు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారని అతి తొందరలో వచ్చే ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుందని భవిష్యత్తులో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకి సముచిత స్థానం ఇస్తామని ఏలాంటి ఇబ్బందులు ఎదురైన ...పార్టీ అండగా ఉంటుందని బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పైన పోరాటం చేయాలని కేటీఆర్ సూచించారని రవీందర్ యాదవ్ అన్నారు.

## నిత్య అన్నదానం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ తిరుపతి గా రూపు దిద్దుకున్న యాదాద్రి పుణ్య క్షేత్రం లో విశ్వబ్రాహ్మణ నిత్య అన్న దాన సత్రం యాదాద్రి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ నిత్య అన్న దాన సత్రం నిర్మించడానికి 1551గజాల స్థలములో ఐదు అంతస్తులో దాదాపు 100 గదుల భవనం నిర్మాణానికి అతి త్వరలో శంకు స్థాపన కార్యక్రమం జరుగబోతున్నందులకు మీ అందరికి తెలియజేసారు వేములవాడ మదన్ మోహన్.మీరు శాశ్వత రూము దాతలుగా వంశ పారంపర్యంగ ఉండడానికి ట్రస్ట్ ద్వార తీర్మానించందమైనది.రూము దాతలకు సంవత్సరానికి 30 రోజులు ఉచితంగా రూము ఇవ్వబడును. శాశ్వత సభ్యులుగా ఉండడానికి 1,50000/- ఒక లక్ష యాభై వేల రూపాయలు చెల్లిస్తే వారికి సంవత్సరానికి 8 రోజులు ఉచితంగా రూము ఇవ్వబడును.మనము నిర్మించబోయే అన్న దాన సత్రం లో సింగిల్ రూమ్స్, సూట్ రూమ్స్, డబుల్ బెడ్ రూమ్స్ మరియు బోంకెట్ హాల్ వగైరా అన్న దాన సత్రం డైనింగ్ అన్నివసతులతో ఉచిత భోజన వసతులతో మన విశ్వబ్రాహ్మణులకు యాదాద్రి పుణ్యక్షేత్రం లో ఈ సత్రం అందరి సహాయ సహకారాలతో నిర్మించుకునేందుకు ట్రస్ట్ తీర్మానించందమైనది. దాతలు ముందుకు రావాలని వేములవాడ కోరారు వేములవాడ మదన్ మోహన్ ఆచార్య ట్రస్ట్ చైర్మన్ విశ్వబ్రాహ్మణ నిత్య అన్న దాన సత్రం యాదాద్రి ట్రస్ట్ యాదగిరి గుట్ట యాదాద్రి భువనగిరి జిల్లా ఈ మేరకు ఓ ప్రకటనలో తెలిపారు 7569093025 వివరాలకు సంప్రదించాలని తెలిపారు.

## మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ మంగళవారం నూతన పి సిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లిన ముద్దగౌని మహేష్‌కుమార్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వెంకటక్రిష్ణ, నగేష్‌గౌడ్, కృష్ణగౌడ్, మనీష్‌గౌడ్, మీర్‌పేట్ కార్పోరేటర్ నవీన్‌గౌడ్, మాజీ ఎంపిటిసి ఎరుకల రవి, సిలమర్తి శేఖర్, పారంద స్వామి, ప్రశాంత్, జాల శివయాదవ్, జాజుల కిషోర్, రవిచందర్, మండల శ్రీధర్, చరణ్‌రెడ్డి, పాశం శ్రీకాంత్, శంకర్, నరసింహగౌడ్, కోటిరెడ్డి, జంగయ్య, సామ సాయి తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..ఈసీఐఎల్ సూర్య హాస్పిటల్ లో అనారోగ్యంతో భాదపడుతున్న లక్ష్మిని మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు ,నాయకులు పబ్బల శ్రీను తదితరులు పాల్గోన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి ప్రమాదాలను నివారించాలి

**అధికారులకు ఆదేశాలు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి ప్రమాదాలను నివారించాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ సంబంధిత ఆర్ అండ్ బి, నేషనల్ హైవే,మున్సిపాలిటీ, టౌన్ ప్లానింగ్, పోలీస్, రవాణా సంబంధిత శాఖలతో.జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ద్విచక్ర వాహనాలు మరియు లైట్ మోటార్ వెహికిల్స్ మూలంగా హెచ్చు సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకం, ఫోర్ వీలర్స్ కు సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అన్నారు. సంబంధిత అధికారులు ప్రమాద నివారణ చర్యలను వెంటనే చేపట్టాలని కలక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్ వద్ద ప్రమాద హెచ్చరికలను వాహనదారులకు కనబడే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి తక్షణ వైద్యం కోసం 108 సేవలు అందుబాటులో ఉంచాలని, చెప్పారు. జిల్లాలో గత సంవత్సర ప్రమాదాలు ఈ సంవత్సరం జరిగిన ప్రమాదాలు భేరేజీ వేసుకొని ప్రమాదాల నివారణకు చేపట్టిన చేపట్టాల్సిన అంశాలను కులానిసకంగా పరిశీలించి తద్వారా నివారణ మార్గాలపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవచ్చు అన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ పై జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతరం సంబంధిత అధికారుల సమన్వయంతో





పనిచేస్తుందని ప్రమాదాలపై వాహనదారులకు తగు సూచనలు చేస్తూ వాహన తనిఖీలు నిర్వహించి ఫైన్ వేయడం జరుగుతుంది. తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి(ఈ.ఈ) సర్దార్ సింగ్, నేషనల్ హైవే పిడి మాధవి,టౌన్ ప్లానింగ్ అధికారి భూపతి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డంప్ యార్డు ఏర్పాటు కాకుండా చూస్తాం

**టిపిసిసి సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి**
**గుమ్మడిదలలో కాంగ్రెస్ మీడియా సమావేశం**



గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదల మండల కేంద్రంలో టీపీసీసీ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుమ్మడిదల మండల పరిధిలో డంప్ యార్డు ఏర్పాటు కాకుండా మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.బిఆర్ఎస్ నాయకులు మండలంపై దొంగ ప్రేమను నటిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. డంపు యార్డుపై కుళ్ళు రాజకీయం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. డంపు యార్డ్ ఏర్పాటుకు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చిందని అప్పటి ప్రజాప్రతినిధులు అంతా బీఆర్ఎస్ వారు కావడంతోనే ఆపలేదన్నారు. కచ్చితంగా డంపు యార్డ్ వస్తుందని విషయం బీఆర్ఎస్ నాయకులకు తెలుసు అన్నారు. కానీ అనుమతులు ఇచ్చినా కూడా ఇప్పుడు ఆ నాయకులు అన్ని తెలిసి ఆపలేకపోయారని తెలిపారు. ఈ విషయంపై మంత్రి దామోదర రాజనర్సిమతో సంప్రదింపులు చేస్తున్నట్లు డంపు యార్డు ఏర్పాటు నిలిపి వేసే ప్రయత్నాలు ముమ్మరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింగరావు, నాయకులు ప్రతాపరెడ్డి, నరేందర్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, తులసీదాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలి

**: రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ నెట్ 2.0 పై జిల్లాల కలెక్టర్ లతో మంగళ వారం రోజున వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ గత వారం రోజులుగా నూతన ఓటర్ నమోదు పై చేపట్టిన ఇంటింటి సర్వే పని తీరు చాలా మెరుగుపడిందని, ఇప్పటి వరకు 90 శాతం పైగా ఇంటింటి సర్వే పూర్తయిందని, సెప్టెంబర్ 28 నాటికి 100% ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ ఉన్న ఓటర్ నమోదు సంబంధించి ఫారం 6, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సీ.ఈ.ఓ ఆదేశించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలు నోటీసు జారీ చేసి నిర్దేశిత పద్ధతిలో ఫాలో అయిన తరువాత తొలగించాలని అన్నారు. ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని , ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదని అన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, నూతన ఓటర్ల నమోదు సంబంధించిన అంశాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు. నూతన ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సమర్పించాలని, పోలింగ్ కేంద్రం లోకేషన్, ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లను అప్ లోడ్ చేయాలని అన్నారు. బి.ఎల్.ఓ యాప్ వినియోగం పై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ 29 ముందు పూర్తి చేయాలని సీఈఓ అధికారులను ఆదేశించారు.






మెదక్ -నిజామాబాద్ -అదిలాబాద్ -కరీంనగర్ జిల్లాల గ్రాడ్యుయేట్స్, టీచర్లు, ఖమ్మం నల్గొండ జిల్లాల టీచర్ల శాసనమండలి సభ్యుల నియోజకవర్గ స్థానాలకు ఎన్నిక కోసం సెప్టెంబర్ 30న , పబ్లిక్ నోటీస్ జారీ చేసి ఓటర్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు'. ఈ విడియో కాన్ఫరెన్స్ లో సమికృత జిల్లా కార్యాలయ సముదాయం నుండి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట, హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశస్త్ యాప్ పై ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎంవో వెంకటేశం**



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం చెట్ల పోతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రెండు రోజులపాటు నిర్వహించిన ప్రశస్త్ యాప్ అవగాహన కార్యక్రమం మంగళవారం ముగిసింది.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా సీఎంఓ వెంకటేశం ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. సమగ్ర శిక్ష అభియాన్ మార్గదర్శకాల మేరకు యాప్ లోని 21 అంగవైకల్య పరిస్థితుల ఆధారిత స్క్రీనింగ్ సహాయం చేసే అంశాలపై శిక్షణలో వివరించారు. ఇది ఒక ఫ్లాట్ షిప్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం అని క్షుణ్ణంగా ఉపాధ్యాయులకు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంఎన్ఓ కుమారస్వామి, వావిలాల హెచ్ఎం విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, ఆర్పి రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఏ ప్రభాకర్ నాయకులు రఫీక్ మియా

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి సభలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ బిసి కన్వీనర్ ఎండి ముభారక్ అలీ గారికి మంగళవారం నాడు ఘనంగా సన్మానం చేయడం జరిగింది

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**